యాదగిరిగుట్టలో భక్తుల కోలాహలం

క్యూ కాంప్లెక్స్‌లో భక్తుల రద్దీ

యాదగిరిగుట్ట, మే 25 : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో శనివారం భక్తుల కోలాహలం నెలకొన్నది. వేసవి సెలవులు ముగుస్తుండటంతో పంచ నారసింహుడిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. తిరుమాఢవీధులు, క్యూ కాంప్లెక్స్ సందడిగా మారింది. స్వామివారి ధర్మదర్శనానికి 3 గంటలు, వీవీఐపీ దర్శనానికి 2 గంటల సమయం పట్టిందని భక్తులు వెల్లడించారు. సుమారు 42 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో నారసింహ స్వామిని భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి గజ వాహనంపై వేంచేపు చేసి కల్యాణోత్సవ సేవ జరిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా సువర్ణ పుష్పార్చనలు జరిపించారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి సేవ, దర్బార్ సేవ చేపట్టారు. రాత్రి తిరువారాధన చేపట్టి స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన జరిపారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు వైభవంగా జరిగాయి. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ. 62,55,860 ఆదాయం సమకూరినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

కొండపైన భక్తుల గొడవ

యాదగిరిగుట్ట కొండ పైన బస్సు ఎక్కే క్రమంలో భక్తుల మధ్య గొడవ జరిగింది. హైదరాబాద్ నుంచి స్వామివారి దర్శనానికి వచ్చిన ఓ భక్తుడికి పక్షవాతంతో చెయ్యి పనిచేయకపోవడంతో బస్సు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న అమ్మాయిపై పడింది. దాంతో కోపగించిన అమ్మాయి కుటుంబ సభ్యులు అతనిపై విరుచుకుపడి తీవ్రంగా కొట్టారు. అక్కడే ఉన్న హోటల్ సిబ్బంది అడ్డుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఇంత జరిగినా ఎస్‌ఫీఎఫ్ సిబ్బంది ఘటనాస్థలికి రాకపోవడం గమనార్హం.

క్యూలో అస్వస్థతకు గురైన భక్తులు..

యాదగిరిగుట్ట కొండపైన భక్తుల తాకిడి మరింత పెరుగడంతో క్యూలైన్‌లో భక్తులకు ఇబ్బంది ఏర్పడింది. గంటల కొద్ది క్యూలో వేచి ఉండటంతో పలువురు భక్తులు తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. క్యూకాంప్లెక్స్‌లో ఒకరు, క్యూలైన్‌లో మరొకరు ఇలా పలువురు భక్తులు అస్వస్థతకు గురయ్యారు. వారిని ఎస్‌పీఎఫ్ సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగానే ఉందని ఆలయ సిబ్బంది తెలిపారు.

సాంస్కృతిక మండపానికి రూ.10 లక్షల విరాళం

ఆలయ మాఢవీధుల్లోని ఈశాన్య ప్రాంతంలో నూతనంగా నిర్మించిన సాంస్కృతిక మండపానికి హైదరాబాద్‌కు చెందిన దాత విరాళం సమర్పించారు. నారాయణగూడకు చెందిన నవనీత్‌రెడ్డి దంపతులు రూ.10 లక్షల చెక్కును ఆలయ అధికారులు గజవెల్లి రఘు, ఈఈ దయాకర్‌రెడ్డి, రమేశ్‌బాబుకు అందజేశారు.

రాకేశ్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలి

- బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త యుగంధర్‌రావు
- నియోజవకవర్గ వ్యాప్తంగా గులాబీ శ్రేణుల ప్రచారం

గుండాల : విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త యుగంధర్‌రావు, హరిశంకర్‌గౌడ్

ఆలేరు రూరల్ : ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ శంకరయ్య

గుండాల, మే 25 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని ఆ పార్టీ ఎన్నికల సమన్వయకర్త యుగంధర్‌రావు, సూదగాని హరిశంకర్‌గౌడ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామాల ఇన్‌చార్జీల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టభద్రులంతా ఆలోచించాలని, ఏనుగుల రాకేశ్‌రెడ్డి నిరుద్యోగుల, విద్యావంతుల గొంతుక అన్నారు. నిరుద్యోగుల గళాన్ని మండలిలో వినిపిస్తారని చెప్పారు. మండలిలో విద్యావంతుడు, సౌమ్యుడైన రాకేశ్‌రెడ్డి లాంటి వ్యక్తులు ఉండాలని ఆకాంక్షించారు. పట్టభద్రులు రాకేశ్‌రెడ్డి సీరియల్ నంబర్ 3కి ఎదురుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఖలీల్, మాజీ జడ్పీటీసీలు మండడి రామకృష్ణారెడ్డి, గడ్డమీది పాండరి, నాయకులు మూగల శ్రీనివాస్, శోభన్‌బాబు, కోలుకొండ రాములు, చెన్నారెడ్డి, రంగారెడ్డి, శేఖర్, ఓడపల్లి వెంకన్న, రామచంద్రు, యువజన, విద్యార్థి విభాగం నాయకులు అట్ల రంజిత్‌రెడ్డి, కొమ్మగళ్ల దయాకర్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, నవీన్‌గుప్తా, ప్రవీణ్, రాజురెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం..

ఆలేరు రూరల్ : ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ.. మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.

రాజాపేట : మండలంలోని బేగంపేటలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భోగ హరినాథ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నీల బాలకృష్ణ, నాయకులు నీల ప్రశాంత్, మంత్రాల సుమన్, గణేశ్ పాల్గొన్నారు.

వలిగొండ : రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను, ఉద్యోగులను కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మొగుళ్ల శ్రీనివాస్, ఎంపీటీసీ పల్సం రమేశ్, మహ్మద్ అఫ్రోజ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం చేశారు. రాకేశ్‌రెడ్డి గెలుపుతోనే నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వై నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి వెంకటేశ్, కో ఆప్షన్ సభ్యుడు బురాన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, నాయకులు నర్సింహులుయాదవ్, గౌరయ్య, నర్సింహ, మధు, జహంగీర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని కొండమడుగులో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. దూసరి మహేశ్‌గౌడ్, ఎండీ మున్నా, కడెం కిరణ్‌కుమార్, కనకబోయిన శ్రీరాములు, కడెం శ్రీకాంత్, గొరిగె వెంకటేశ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్ : మండలంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పు కృష్ణ, ఢిల్లీ మాధవ రెడ్డి, పిట్టల శంకరయ్య, బాతరాజు యాదయ్య, లింగస్వామి, తూర్పుంటి యాదయ్య, గణేశ్, విజయ్, మల్లం రాములు, చెన్నగోని వెంకటేశం, ఢిల్లీ వెంకట్‌రెడ్డి, చేవెళ్లి నాగరాజు పాల్గొన్నారు.

మోత్కూరు : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అనాజిపురంతోపాటు పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జంగ శ్రీను ప్రచారం చేశారు. కార్యక్రమంలో కొండ సోంమల్లు, గజ్జి మల్లేశ్, మర్రి అనిల్‌కుమార్, వెంకన్న, నరేశ్, వెంకటయ్య పాల్గొన్నారు.

వలిగొండ : రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాజాపేట : బేగంపేటలో పట్టభద్రులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి హరినాథ్, నాయకులు

మోత్కూర్ : అనాజిపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాకూబ్‌రెడ్డి

మోటకొండూర్ : రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్‌వై నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, బీఆర్ఎస్ నాయకులు

బీబీనగర్ : కొండమడుగులో పట్టభద్రులను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చౌటుప్పల్ రూరల్ : ఎస్.లింగోటంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సకాలంలో యూనిఫాం అందించాలి

- డీఆర్‌డీఏ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్

కొలనుపాక కుట్టుశిక్షణ కేంద్రంలో సూచనలు ఇస్తున్న డీఆర్‌డీఏ డీపీఎం శ్రీనివాస్

ఆలేరు రూరల్, మే 25 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సరపరా చేసే ఏకరూప దుస్తులను స్కూళ్లు ప్రారంభమయ్యేలోగా అందజేయాలని డీఆర్‌డీఏ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్ సూచించారు. శనివారం మండలంలోని శారాజీపేట, గొలనుకొండ, కొలనుపాకలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టే సెంటర్లను పరిశీలించి మహిళలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీసీ సరస్వతి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్లు పద్మ, సంతోష, బీఓఎలు కళ్యాణి, విజయ పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

- విత్తన విజిలెన్స్ బృందం

ఆలేరులోని గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ఆలేరు రూరల్, మే 25 : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఉమ్మడి నల్లగొండ విత్తన విజిలెన్స్ బృందం సభ్యుడు రాంబాబు హెచ్చరించారు. శనివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని లక్ష్మీనరసింహ, గ్రోమోర్ ఎరువుల దుకాణాల్లో ఏఓ దీప్తితో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలతోపాటు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుకాణదారులు రైతులకు విత్తనాలు విక్రయించినప్పుడు విధిగా రసీదులు అందజేయాలన్నారు. అధిక ధరలకు విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తప్పవన్నారు. దుకాణదారులు ఈ-పాస్ ద్వారానే ఎరువులను విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు పాల్గొన్నారు.

విజన్ ఉన్న రాకేశ్‌రెడ్డికే పట్టం కట్టాలి

మాట్లాడుతున్న మాజీ ఎంపీటీసీ అంజయ్య

ఆలేరు రూరల్, మే 25 : నల్లగొండ, ఖమ్మం , వరంగల్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న ఏనుగుల రాకేశ్‌రెడ్డి మంచి విజన్ ఉన్న వ్యక్తి అని, రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టం కట్టాలని మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య కోరారు. శనివారం మండలంలోని కొలనుపాకలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బిట్స్‌పిలానీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఫిస్కల్ ఫెడరిలిజం డాన్ ఆఫ్ న్యూఎరా, తెలంగాణ ఎకానమీ లాంటి పుస్తకాలను స్వయంగా రచించిన మేధావి రాకేశ్‌రెడ్డి అన్నారు. సమావేశంలో పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె మల్లేశ్‌గౌడ్, మాజీ వార్డు సభ్యులు గుర్రాల బాలరాజు, తొడేటి నరేందర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నిక ఏర్పాట్లు పూర్తి

- చౌటుప్పల్ డివిజన్ ఏఆర్ఓ శేఖర్‌రెడ్డి

ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న చౌటుప్పల్ డివిజన్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శేఖర్‌రెడ్డి

చౌటుప్పల్ రూరల్, మే 25 : చౌటుప్పల్ డివిజన్‌లోని ఐదు మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శేఖర్‌రెడ్డి తెలిపారు. బ్యాలట్ పేపర్ వెరిఫికేషన్ పూర్తయ్యిందని, ఆదివారం ఉదయం 9:30 నుంచి రిపోర్టింగ్, డిస్ట్రిబ్యూషన్ ప్రారంభమవుతుందని, మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ బూత్‌లకు అధికారులు చేరుకుంటారని తెలిపారు. చౌటుప్పల్ మండలంలో 3,854, నారాయణపురం 1,897, పోచంపల్లి 1,966, రామన్నపేట 2,597, వలిగొండ మండలంలో 3,561మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఇందుకు డివిజన్‌లో 15 పోలింగ్ కేంద్రాలు, నలుగురు సెక్షన్ అధికారులు,15 మంది పీఓలు, 15 మంది ఏపీఓలు, 30 మంది ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్, వెబ్ కాస్టింగ్ అధికారులు పని చేయనున్నట్లు చెప్పారు.

వలిగొండలో బొడ్రాయి ప్రతిష్ఠ

వలిగొండలో బొడ్రాయికి జలాభిషేకం చేస్తున్న మహిళలు

వలిగొండ, మే 25 : మండల కేంద్రంలో బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాభిశిలకు వేద పండితులు పంచామృతాభిషేకం, గంగా జలాభిషేకం, హోమం నిర్వహించారు. గ్రామ మహిళలు నూతన వస్త్రాలు ధరించి బొడ్రాయికి జలాభిషేకం చేసి నైవేద్యం సమర్పించారు. స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి దంపతులు వేడుకల్లో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేశ్ రాజ్, ఎంపీటీసీ పల్సం రమేశ్, వాకిటి అనంతరెడ్డి, కుంభం వెంకటపాపిరెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌సీసీ వలంటీర్లకు అభినందన

ఆలేరులో విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆలేరు రూరల్, మే 25 : ఈ నెల 14 నుంచి 12 రోజులపాటు మేడ్చల్‌లోని సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ జాతీయ క్యాంపులో పాల్గొని సర్టిఫికెట్లు పొందిన ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్‌సీసీ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యాంసుందరి, ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేశ్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శారీరక దృఢత్వం కోసమే కాకుండా మానసిక వికాసానికి ఎన్‌సీసీ శిబిరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ సందర్భంగా సర్టిఫికెట్లు పొందిన మంతపురి జయశ్రీ, కొనపురం వైష్ణవిని అభినందించారు.

పైప్‌లైన్ పనుల పరిశీలన

కూరెళ్ల పాఠశాలలో పైపులైన్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ నిరంజన్ వలీ

ఆత్మకూరు(ఎం), మే 25 : మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలని ఎంపీడీఓ నిరంజన్‌వలీ అన్నారు. శనివారం మండలంలోని కూరెళ్ల ఉన్నత పాఠశాలలో పూర్తయిన పైపులైన్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు పాఠశాలల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి గుర్రం వినయ్‌కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భారతమ్మ ఉన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్

భువనగిరి అర్బన్, మే 25 : పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ, మెడికల్, ప్రభుత్వ, వివిధ రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు గత రెండు, మూడు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే ప్రభుత్వం స్పందించి కార్మికుల వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ఉపాధ్యక్షులు పాషా, గొరిగి సోములు, జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, బోడ భాగ్య, తుర్కపల్లి సురేందర్, సుబ్బారు సత్యనారాయణ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

వలిగొండ, మే 25 : ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని పులిగిల్లలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బుగ్గ బీరప్ప(47) వృత్తిరీత్యా కిరాణా షాపు నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో షాపు సరిగా నడవకపోవడంతో పాటు అనారోగ్య సమస్యలతో జీవితంపై విరక్తితో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు గుర్తించి 108లో భువనగిరి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ మహేందర్‌లాల్ తెలిపారు.

90 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు ఇవ్వాలి

రామన్నపేట, మే 25 : 90 శాతం సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వానకాలం సీజన్ రావడంతో పచ్చిరొట్ట విత్తనాలు వేసేందుకు రైతులు చొరవ చూపుతున్నట్లు పేర్కొన్నారు. పీఏసీఎస్ ద్వారా విత్తనాలు సరఫరా చేసినా 25 శాతం మాత్రమే అందుతుండటంతో చాలామంది రైతులు వెనుతిరిగాల్సి వస్తుందన్నారు. వెంటనే రైతులకు సరిపడా విత్తనాలు అందించాలన్నారు. సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయిని ఆనంద్, కందుల హన్మంతు, పులి భిక్షం, బోళ్ల వెంకటేశం, ఎర్ర కాటమయ్య పాల్గొన్నారు.

బీరప్ప కల్యాణోత్సవ వేడుకలు ప్రారంభం

బొమ్మలరామారం, మే 25 : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన బీరప్ప ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణోత్సవ వేడుకలు ప్రారంభించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ గూదె బాలనర్సంహ తెలిపారు. మొదటిరోజు గంగతెప్పకుపోవుట, పుట్టమన్ను తెచ్చే కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం బోనాలు, సోమవారం స్వామివారి కల్యాణం, అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

రేణికుంటలో హనుమాన్ శోభాయాత్ర

రాజాపేట, మే 25 : మండలంలోని రేణికుంటలో శనివారం హనుమాన్ శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున మంగళహారతులతో స్వాగతం పలికారు.కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బూర్గు శేఖర్‌రెడ్డి, హనుమాన్ మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి గెలుపు ఖాయం

- బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్



ఆత్మకూరు(ఎం) రాఘవాపురంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్

ఆత్మకూరు(ఎం), మే 25 : పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు ఖాయమని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొలుపునూరి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని రాఘవాపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా గొంతుక, విద్యావంతుడైన రాకేశ్‌రెడ్డికి పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగం నాయకులు ఎరుకల యతీశ్వర్‌గౌడ్, వెంకన్న, మహేశ్, నరేశ్, పరశురాములు, శ్రీధర్, కుమార్, రాజు, మత్స్యగిరి పాల్గొన్నారు.

జూన్ 1న హనుమాన్ జయంతి ఉత్సవాలు

భువనగిరి కలెక్టరేట్, మే 25 : మండలంలోని వడాయిగూడెం పరిధిలోని సురేంద్రపురిలో జూన్1న హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ మేనేజర్ నరసింహారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం 5:30 నుంచి పూజా కార్యక్రమాలు, 11:30 గంటలకు సువర్చల పంచముఖ హనుమాన్ కల్యాణం, హనుమాన్ మాల విరమణ చేపట్టనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు భక్తులకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు.

సాయంత్రం భక్తుల సమక్షంలో సురేంద్రపురి సృష్టికర్త కుందా సత్యనారాయణ విగ్రహావిష్కరణలతోపాటు సువర్చలా పంచముఖ హనుమాన్ స్వామి ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం తేవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్యా రాజు

భువనగిరి అర్బన్, మే 25 : రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ కోసం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకొచ్చి విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని, పర్మీషన్ లేని విద్యా సంస్థలను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడ్యా రాజు డిమాండ్ చేశారు. శనివారం భువనగిరిలోని సుందరయ్య భవనంలో ప్రైవేట్, కార్పొరేషన్ ఫీజుల నియంత్రణ కోసం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని తీర్మానం చేసినట్లు తెలిపారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వనం రాజు, జిల్లా అధ్యక్షుడు చింతల శివ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనూరాధ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడు దయ్యాల నర్సింహ, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జి భాస్కర్‌నాయక్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు రాందేవ్‌యాదవ్, అభిలాశ్, భూక్యా సంతోష్‌నాయక్, ఈర్ల రాహుల్, శివ, మహ